క్లుప్తంగా

కుష్టు వ్యాధిపై అపోహలు వీడండి



తెనాలిఅర్బన్: కుష్టు వ్యాధిపై అపోహలు వీడాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి హెలెన్ నిర్మల పేర్కొన్నారు. కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేకపోవడం, రాగి వర్ణం కలిగిన మచ్చలు ఏర్పడితే వెంటనే డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సంప్రదించాలని సూచించారు. కుష్టు వ్యాధి నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఇన్‌చార్జి హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ఎ.రామచంద్రరావు, ప్రసాద్, బి.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించుకోండి



తెనాలిఅర్బన్: పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి, ఆలపాటి కళాపీఠం అధ్యక్షులు పావులూరి శ్రీనివాసరావు సూచించారు. గ్రంథాలయ వారోత్సవాలను నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం ప్రారంభించారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంపటి సూర్యనారాయణ, టీఎస్ఆర్ స్కూల్ హెచ్ఎం డీవీఆర్ ప్రసాద్, అయినాల మల్లేశ్వరరావు, గ్రంథాలయాధికారి, పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి

తెనాలిరూరల్: విద్యుదాఘాతంతో కౌలు రైతు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం.. రూరల్ మండల గ్రామం కఠెవరానికి చెందిన కౌలు రైతు బొల్లెద్దు గోపయ్య(52) సోమవారం పొలానికి వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలిస్తూ పొలానికి వెళ్లగా గట్టుపై మృతి చెంది పడి ఉన్నాడు. గడ్డి కోసే క్రమంలో పొలం నుండి వెళుతున్న విద్యుత్‌మోటారు తీగ కొడవలికి తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. రూరల్ పోలీసులకు సమాచారం మంగళవారం రాగా మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెల్లదోమ నివారణకు చర్యలు తప్పనిసరి

ఫిరంగిపురం: మిర్చిపంటను ఆశించే తెల్లదోమ నివారణకు తప్పనిసరిగా రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖాధికారి పి.శిరీష అన్నారు. మండలంలోని గొల్లపాలెం మిర్చి పంటను మంగళవారం పరిశీలించారు. పంటను ఆశించిన తెల్లదోమ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. తెల్లదోమ గుడ్ల నుంచి పిల్లలు వచ్చి ఆకులమీద రసాన్ని పీల్చుకొని అనువుగా ఉన్నప్రదేశంలో నివసిస్తాయని చెప్పారు. దీని వల్ల మొక్క బలహీనపడి ఆకుముడత వస్తుందని తెలిపారు. దీని నివారణకు ఎసిటామిప్రిడ్, థయోమిథాక్సామ్, స్పైరోమెసిఫిన్ వంటి పురుగుమందులు మార్చిమార్చి ఉపయోగించాలన్నారు. వాటితో పాటు వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలని సూచించారు. ఆమె వెంట విస్తరణాధికారి సుభాని, సహాయకుడు కిరణ్‌కుమార్, హకీం పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్



నూతక్కి(మంగళగిరి): ఎన్‌సీసీలో చేరడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ అలవాటు కావడంతో పాటు సమాజ సేవలో పాల్గొనే అవకాశం ఉంటుందని సుబేదార్ మేజర్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. నగర పరిధిలోని నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ కొత్త యూనిట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఎన్‌సీసీలో విద్యార్థులను చేర్పడంలో ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దల సహకారం అభినందనీయమన్నారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉంటే ఉన్నత చదువులలో 4 శాతం రిజర్వేషన్‌కు అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజీవ్ రతన్, పీడీ రజనీ నాయక్, గ్రామస్తులు శివారెడ్డి, ప్రసాదరెడ్డి, శివరామిరెడ్డి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

మంచి పాలనకు మళ్లీ జగనే కావాలి

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలిరూరల్: రాష్ట్రంలో మంచి పాలన కొనసాగాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రి మళ్లీ జగనే కావాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా తెనాలి మండలం మల్లెపాడులో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో అన్ని వర్గాలకు సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మల్లెపాడు గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల కింద రూ.11,85,57,324 ప్రజల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులకు మరో రూ. 10,30,93,921 కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు వివరించారు. 'నాడు- నేడు' పథకం కింద గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.46.98 లక్షలు కేటాయించి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. నివేశన స్థలాల విషయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన వినతులను పరిశీలించి రెండో విడతలో మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించాలన్న చిత్తశుద్ధితో సీఎం వైఎస్ జగన్ పని చేస్తున్నారని చెప్పారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు సచివాలయం పరిధిలో పలు ఇళ్లకు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కరపత్రాన్ని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేసిన హామీలతో కూడిన కరపత్రాన్ని అందించి పథకాల గురించి వివరించారు. గ్రామ సర్పంచి పినపాటి భారతీ దేవి, ఎంపీటీసీ పినపాటి రత్నకుమారి, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కన్వీనర్ పినపాటి గంగయ్య, మాజీ ఎంపీటీసీ పి.నిరంజన్, గ్రామ కార్యదర్శి వైవీడీ ప్రసాద్, పి.అనిల్‌కుమార్, పి.కొండలరాజు, పి.వందన్‌రాజు, పి.సునీల్‌పాల్, పరిశా రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



మల్లెపాడు సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

సీఎంగా జగన్‌ను మరోసారి గెలిపించుకుందాం

తెనాలిఅర్బన్: సంక్షేమ పథకాలు రాష్ట్రంలో నిరంతరం కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఐదో వార్డులోని గాంధీనగర్-1 సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించినట్లు వివరించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు, ఐదో వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ తోట రఘురామ్ మాట్లాడుతూ ఐదో వార్డులో రూ.22.05 కోట్లతో సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. అలాగే వార్డులో రూ.22.45 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ తెనాలి క్లస్టర్-1 అధ్యక్షుడు మద్దాలి శేషాచలం, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ సుభానీ మాట్లాడారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల జాబితా బోర్డును చైర్మన్ హరిప్రసాద్ ఆవిష్కరించారు. సమావేశంలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమ కన్వీనర్ తిరుమలశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఐదో వార్డు సచివాలయంలో లబ్ధిదారుల బోర్డును ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి చైర్మన్ మాలేపాటి

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

కొల్లిపర: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచి పిల్లి రాధిక అధ్యక్షత వహించారు. సంక్షేమ పథకాలపై డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. నెర్ల కుటుంబరెడ్డి ఇంటి వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గంలో అభివృద్ధికి నిత్యం పాటు పడుతున్న ఎమ్మెల్యే శివకుమార్‌కు అండగా నిలవాలని కోరారు. ఇంటింటికి తిరిగిన అనంతరం పార్టీ నాయకులు సచివాలయం పరిధిలో పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి అవుతు కృష్ణారెడ్డి, పార్టీ గ్రామ కన్వీనర్ భీమవరపు శివకోటిరెడ్డి, ఎంపీటీసీ ఝాన్సీ, పార్టీ నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, పిల్లి గంగాధర్, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, అవుతు సాంబిరెడ్డి, కళ్ళం వీరారెడ్డి, అవుతు బ్రహ్మారెడ్డి,లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



కొల్లిపరలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి

క్రమశిక్షణతోనే విజయం సాధ్యం

అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్

కొలకలూరు(తెనాలి): తల్లిదండ్రులు, పెద్దలను గౌరవిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ సూచించారు. రూరల్ మండల గ్రామం కొలకలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాచర్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయాధికారి వల్లూరు వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లగా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుతున్న శివప్రసాద్ కుటుంబసభ్యులను అభినందించారు. రచయిత బీవీఆర్, ఎం.వెంకటరమణ, పద్మ, శ్రీనివాసరావు పాల్గొన్నారు. మత్తేఅ న్నారావు పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న వల్లూరు శివప్రసాద్

నెహ్రూ ఆశయాలను అలవర్చుకోవాలి

మున్నంగి(కొల్లిపర): జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలను, ఆకాంక్షల్ని నెరవేర్చేలా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము అన్నారు. మంగళవారం మండలంలోని మున్నంగి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల(ఆర్)లో బాలల దినోత్సవం నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని సోమరౌతు లక్ష్మీకమల నెహ్రూ జీవిత విశేషాలను వివరించారు. విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో భార్గవి, లక్ష్మి దివ్యబాయి పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

తెనాలిఅర్బన్: దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని నెహ్రూ నికేతన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్ పేర్కొన్నారు. బోసు రోడ్డులోని నెహ్రూ నికేతన్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని నె హ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రస్సు పోటీలు నిర్వహించారు. బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు ఫ్యాన్సీ డ్రస్సు పోటీలను నిర్వహించారు.

కొలకలూరులో..

తెనాలిటౌన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. రూరల్ మండలం కొలకలూరులోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి సూరపనేని కల్పన ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కడియాల సుజాత, ఉపాధ్యాయులు ప్రవల్లిక, సంధ్య, మేహబూబ్, అక్షర జ్యోతి, న్యూ చైతన్య లిటిల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

● నందివెలుగులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రామ సర్పంచి ధూళ్లిపాళ్ల పవన్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.సుభాష్‌చంద్రబోస్, గ్రంథాలయాధికారిణి బొల్లు మాధవి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాల, విక్టోరియా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

సంగంజాగర్లమూడి(తెనాలిరూరల్): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సంగంజాగర్లమూడి సర్పంచి పాలడుగు జయనాగలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శాఖా గ్రంథాలయంలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రంథాలయాధికారి జమ్ముల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ కాలేషా, ఉపాధ్యాయులు అనంతశయనం పాల్గొన్నారు.

పెదరావూరులో..

పెదరావూరు(తెనాలిరూరల్): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను తెనాలి మండలం పెదరావూరులోని శాఖా గ్రంథాలయంలో ప్రారంభించారు. గ్రంథాలయ భవన నిర్మాణ దాత కొడాలి రమణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి గ్రామ సర్పంచి కాకి రమాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాదికారి ఎ.రాఘవేంద్రరావు, కొడాలి చంద్రమౌళి, కొడాలి శివన్నారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

పెదరావూరు(తెనాలిరూరల్): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పెదరావూరు జెడ్పీ హైస్కూలు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం, ఖోఖో, పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు పి.సరళ, ఉపాధ్యాయులు వెంకటఅప్పారావు, సామ్రాజ్యం, శ్రీనివాసరావు, కృష్ణ పోటీలను నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేశారు.

బాలల హక్కులను రక్షించాలి

తెనాలిటౌన్: రూరల్ మండలం హాఫ్‌పేట గ్రామంలోని చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యులు ఇసుకపల్లి సుందరరావు, క్రాఫ్ సభ్యులు, గ్రామస్తులు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సుందరరావు మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, బాలల హక్కులను పరిరక్షించాలని కోరారు. అలాగే బాలలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దోపిడీలను నివారించాలని, బాల్య వివాహాలను అరికట్టలని కోరారు. బాలల రక్షణ, అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో క్రాఫ్ కో-ఆర్డినేటర్ జి.వెంకయ్య, ఏఎన్ఎం ఉమా, రుద్రపాటి రాజానంద్ పాల్గొన్నారు.



మున్నంగి పాఠశాలలో నెహ్రూ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు



తెనాలిలో మాట్లాడుతున్న నెహ్రూనికేతన్ ఎండీ మురళీకాంత్



కొలకలూరు శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పంచాయతీ కార్యదర్శి కల్పన



పెదరావూరులో నెహ్రూ చిత్రపటం నివాళులర్పిస్తున్న రమణబాబు తదితరులు



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు..



హాఫ్‌పేటలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ సభ్యులు సుందరరావు

గ్రంథాలను సద్వినియోగం చేసుకోవాలి

కొల్లిపర: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కొల్లిపర, మున్నంగి, వల్లభాపురం, తూములూరులోని ఆయా శాఖా గ్రంథాలయాధికారులలో తొలిరోజు బాలల దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొల్లిపర, వల్లభాపురం, మున్నంగి గ్రంథాలయాధికారులు బి.సుబ్బారావు, జి.జ్యోతి, బి.నాగసాంబశివనాయక్ పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం

తెనాలిఅర్బన్: రెడ్‌క్రాస్ సొసైటీ తెనాలి సహకారంతో 32వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ మట్లపూడి సంధ్యరాణి ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హ్యాపీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పావని ప్రియాంక చిన్నారులకు వ్యాధులపై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి భానుమతి, స్కూల్ హెచ్ఎం సౌజన్య, జేఎంజే కాలేజ్ వలంటీర్ శ్రీమన్నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకుడు మట్లపూడి రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

తెనాలిటౌన్: భారతదేశ తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని మంగళవారం మారీసుపేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు, పలువురు నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నూరు నాగ సూర్యశశిధరరావు, మండల అధ్యక్షుడు కె.బుల్లయ్య, నాయకులు టి.శివన్నారాయణ, పి.స్టీవెన్‌బాబు, పి.శివకుమార్, షేక్‌మాబు, కె.కోటేశ్వరరావు, వై.శంకరరావు, పూలేరామ్, సత్యనారాయణ, బి.శ్రీను, నమన మల్లిఖార్జునరావు, ఎ.కృష్ణారావు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ దుస్తులు అందజేత



తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో మంగళవారం స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పరుచూరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ హైస్కూల్‌లో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, వివిధ క్రీడకల్లో జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే 12 మందికి దుస్తులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చంద్ర ఓబులా రెడ్డి, సభ్యులు కాట్రగడ్డ శివన్నారాయణ, రాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాములపాడు సందర్శన

పాములపాడు(తాడికొండ): గ్రామాన్ని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు మంగళవారం సందర్శించారు. గ్రామ సర్పంచి, గ్రామంలో రీడింగ్ రూమ్‌గా ఉన్న సెంటర్‌ను గ్రంథాలయంగా మార్చాలని గతంలో విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన బుక్ డిపాజిట్ సెంటర్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు గ్రంథాలయ వ్యవస్థను చేరువ చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బిక్కి శివరామకృష్ణ పాల్గొన్నారు.

పెనుమాకలో అభివృద్ధి పనుల పరిశీలన

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాకలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ నిర్మలకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమాక ఉండవల్లి రోడ్డు మీద నుంచి కృష్ణాయపాలెం అమరావతి రోడ్డును కలుపుతూ కొత్తరోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కార్పొరేషన్ ప్రత్యేక నిధుల నుంచి 50 లక్షలు కేటాయించి సిమెంట్ డ్రెయిన్‌తో పాటు బిటి రోడ్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డి.ఇ. కృష్ణారెడ్డి, ఎ.ఇ. కిషోర్, పార్టీ పెనుమాక అధ్యక్షులు దామేష్‌రెడ్డి, అంజిరెడ్డి, భుజంగరావు, బషీర్, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు బొక్కా ప్రసన్న(నాని) పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాల లబ్ధి

ఫిరంగిపురం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయం -3 పరిధిలో అభివృద్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతిగ్రామంలో సచివాలయ వ్యవస్థను నెలకొల్పి అర్హులకు పథకాలు అందేలా చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి మేడా బాబు, ఉపసర్పంచి వై.రమాదేవి, పి.జేమ్స్ ఇన్నయ్య, వీరయ్య, వై.యల్లారెడ్డి, ఈఓపీఆర్డీ నిర్మలా లక్ష్మీకుమారి, కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవనశైలితో మధుమేహం దూరం

డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు

గుంటూరు మెడికల్: ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవటం ద్వారా మధుమేహాన్ని దరిచేరనీయకుండా కాపాడుకోవచ్చని గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు అన్నారు, మంగళవారం ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా ల్యాబ్, ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో ర్యాలీ జరిగింది. డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ర్యాలీ ప్రారంభించారు. డాక్టర్ శ్రావణకుమార్ మాట్లాడుతూ భారత దేశంలో కోట్లాదిమంది మధుమేహంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఒత్తిడితో కుంగిపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాలతో పాటు, వంశపారం పర్యంగా మధుమేహం వస్తుందన్నారు. ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు పాటించడం ద్వారా మధుమేహం బారిన పడకుండా ఉండవచ్చన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీపురంలోని అసోసియేషన్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో నేషనల్ ఎక్సరే కృష్ణ, గ్లోబల్ ల్యాబ్ లక్ష్మణ్, అయూబ్ ఖాన్, బాబ్జి, రమణ, ఆళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహన అవసరం..

భారత దేశంలో సుమారు పది కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారని, బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ మధుమేహంపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో డయాబెటీస్ వాక్, మధుమేహంపై అవగాహన సదస్సు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగింది. సదస్సులో డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ జీవన శైలిని మార్చుకోవడం ద్వారా షుగర్ వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చన్నారు. బరువు నియంత్రణలో పెట్టుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఎక్కువ సమయం నవ్వుతూ గడపడం ద్వారా ఒత్తిడికి దూరంగా ఉండి మధుమేహం దరిచేరదన్నారు. డాక్టర్ వి.కమల, డాక్టర్ సుజాత, డాక్టర్ శైలజ, డాక్టర్ శిరీష, డాక్టర్ గాజుల రామకృష్ణ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు

నేడు కొత్తపేటలోవై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

తెనాలిఅర్బన్: పట్టణ పరిధిలోని ఏడో వార్డు కొత్తపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపా రు. కొత్తపేట-1 సచివాలయం వద్ద సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డులను ఆవిష్కరించనున్నట్లు వివరించారు.

పల్లెకు పోదాం కరపత్రాలు పంపిణీ

తెనాలిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా రూరల్ మండలం బుర్రిపాలెంలో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ కన్వీనర్ అడుసుమల్లి ఆజయ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.